# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

గురువారం /జులై 13 / 2023

https://vijayamdaily.com




24గంటల విద్యుత్ సరఫరాపై

# చర్చకు సిద్ధం..? మీరు సిద్ధమా..?

- రాష్ట్రంలో ఎక్కడా ఉచిత విద్యుత్ లేదు
- ఉచితవిద్యుత్ పథకాన్ని ప్రారంభించిందే కాంగ్రెస్
- బీఆర్ఎస్ ప్రచారాలతో ఆర్భాటమే
- విద్యుత్ ముచ్చట వస్తే ప్రభుత్వానికి ఎందుకు చెమటలు పట్టాయి
- లోడు చార్జీల పేరుతో అదనపు వసూళ్లు చేసింది మీరు కాదా
- రేవంత్ రెడ్డి మాటలు అర్థం కాకపోతే మళ్ళీ వీడియో చూడండి
- కాంగ్రెస్ బలపడుతుందని ఓర్వలేని తనమ
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఫైర్

వివరాలు 04లో..

ఖమ్మం నగర స్వరూపాన్ని

# మర్చేశాం..!

- ప్రతి డివిజన్లో ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పించాం
- అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేశాం.. ఇంకా చేస్తాం
- రూ.50 కోట్ల ఎస్డీఎఫ్ నిధులు మొత్తం కార్పొరేషన్ అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం..
- రూ.3.80 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వ సహకారంతోనే ఖమ్మం నగర ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు, సౌకర్యాలు కల్పించగాలిగామని, కనీస సదుపాయాలు లేని స్థాయి నుండి మెట్రో నగరాలకు ధీటుగా ఖమ్మం ను తీర్చిదిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో పలు డివిజన్లలో ఎస్డీఎఫ్, సుడా నిధులు రూ.3.80 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 50వ డివిజన్ లో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 48వ డివిజన్ లో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్నసీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 42వ డివిజన్ రాతి దర్వాజ వద్ద ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్నసీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వైరా రోడ్డు వద్ద సుడా నిధులు రూ.20లక్షలతో వీడీఎప్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్ లను ప్రారంభించారు.

వివరాలు 05లో..

# రేవంత్ ఖబర్దార్

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడిన బీఆర్ఎస్
- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ
- రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ అంటూ నినాదాలు
- మాటలు జాగ్రత్త..లేకుంటే..? అంటున్న బీఆర్ఎస్ శ్రేణులు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై చేసిన ఆరోపణల పట్ల సర్వత్ర విమ్మర్శలు వెల్లువెత్తాయి. రేవంత్ రెడ్డి ఖబర్దార్.. మా ప్రభుత్వ పథకాలను విమ్మర్శిస్తే సహించేది లేదు. నిర్థాక్ష్యనంగా రైతులకు, ప్రజలకు క్షమాపణ చేప్పు అంటూ బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. లేకుంటే ఊరుకునేదే లేదని, కచ్చితంగా మూల్యం చెల్సించాల్సి వస్తుందని ఆరోపించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రాస్తో రోకో, నిరసన కార్యక్రమాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేశారు.

వివరాలు 02లో..




# నేనే 'అజయ్ ఖాన్'

- నా నుంచి ఖాన్ ను ఎవ్వరు వేరు చెయ్యలేరు..
- అదే గల్లను.. బుడే గాళ్లను వెనకేసుకుని షో చేస్తున్నారు
- ముస్లిం మైనార్టీల సంక్షేమం పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- మాటలు చెప్పటం కాదు చేసే దమ్ము కావాలి..
- ఖురేషి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం ముస్లిం మైనారిటీలు నాపై ఉన్న ప్రేమ, అభిమానం, నమ్మకంతో 10ఏళ్ల క్రితమే నన్ను అజయ్ ఖాన్ గా తనను ముస్లింలు సొంతం చేసుకున్నారని, అజయ్ నుండి ఖాన్‌ను వేరు చేయడం ఎవ్వరి వల్లకాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ మోమినాన్ లో జరిగిన ఖురేషి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో గడచిన 10 ఏళ్లలో నాతో ముస్లిం సోదరులకు ఉన్న అవినాభావ సంబంధం మీరు చెరిపేస్తే చెరిగిపోయేది కాదన్నారు.

వివరాలు 02లో..

# కాంగ్రెస్ అంటే బిఆర్ఎస్‌కు భయం..

**ములుగు/నూగురు వెంకటాపురం/ జూలై 12(విజయం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ అంటే బిఆర్ఎస్ పార్టీ భయపడుతుందని జిల్లా సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు అన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న మోహన్ రావు మాట్లాడుతూ.. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలను బిఆర్ఎస్ పార్టీ వక్రీకరిస్తుందని మండిపడ్డారు. తానా సభల్లో సామాన్య రైతును ఉద్దేశించి మాట్లాడిన మాటలను తప్పుగా చిత్రీకరించి ప్రజల్లో దుష్ప్రచారం చేసేందుకు కుట్ర చేస్తున్న ఘనత బిఆర్ఎస్ నాయకులకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వాన్ని తప్పుపడుతూ మండల నాయకత్వంపై ధ్వజమెత్తారు. అధికార పార్టీలో ఉంటూ మండలంలో పాలెం ప్రాజెక్టు కాలువ మరమ్మత్తులను పునరుద్ధరించలేని అసమర్ధులుగా వర్ణించారు. సమర్థవంతులైతే సాగునీటి సాంద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేకే తప్పుడు ప్రచారాలకు ఒడిగట్టారని దుయ్యబట్టారు. వైయస్సార్ హయాంలో ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అధికార పార్టీ నాయకులు దుష్ప్రచారాలు మాని ప్రజల సమస్యలను తొలగించడంలో దృష్టి సారించాలని హితువు పలికారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు రవి, సీతాదేవి, మండల నాయకులు చిడెం శివ, మన్యం సునీల్, నాగరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.






## ఏన్కూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఏన్కూరు జులై 12 (విజయం న్యూస్)**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రధాన సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు టి కౌశిక్, సతీష్ నవీన్ గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో బిఆర్ఎస్ ఆందోళన

**ఏన్కూరు జులై 12 (విజయం న్యూస్)**

రైతుల పట్ల రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భానోత్ సురేష్ నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యాలాలు నాయక్, గార్ల ఒడ్డు దేవస్థానం పునరుద్ధరణ కమిటీ చైర్మన్ భూక్యచందులాల్ నాయక్, పూర్ణ కంటి మైసరావు, భామన్నా, బాలాజీ, భూక్య శివ, ప్రసాద్, సైదులు, సత్యనారాయణ,, జగ్గయ్య, చందమామ నరసింహారావు,, ధర్మ, వీరభద్రం,, బాజీ, దేవదాసు, నాగేశ్వరరావు, సాంబయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



## టీబి నివారణే లక్ష్యం

**ఏన్కూరు జులై 12 (విజయం న్యూస్)**

క్షయ వ్యాధి నివారణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోన్యూట్రిషన్ కిట్లను అందజేశారు. క్షయ వ్యాధిగ్రస్తులకు బలమైన ఆహారం అందించడమే లక్ష్యంగా హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారధి రెడ్డి అందించిన న్యూట్రిషన్ ఫుడ్ బిస్కెట్ కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులకు అందజేశారు. మందులు వాడుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ రాములు, మౌనిక వివరించారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల్ పర్సన్ శివరాజు, ఎస్టిఎఫ్ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణ, ఫార్మసిస్ట్ అర్జున్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్..

**ములుగు/నూగురు వెంకటాపురం/జూలై 12(విజయం న్యూస్):**

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార పార్టీ ఎల్లప్పుడు ముందజలో ఉందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు తానా సభల్లో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమాన్ని మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతు విద్యుత్ ను వినియోగించుకుంటూ ఆర్థికంగా బలపడుతుంటే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ఓర్వలేక పోతుందన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిల్లారి శెట్టి మురళి, ఉపాధ్యక్షుడు గాంధర్ల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి దర్ర దామోదర్, యువజన నాయకుడు బాలసాని వేణుగోపాల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రేపల్లెవాడలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఏన్కూరు. జులై 12(విజయం న్యూస్)**

మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని దీనిని నిరసిస్తూ కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నాగేశ్వరరావు, రాచబంటి స్వామి నాగరాజు, పవన్, కిషోర్, నరేష్, రామకృష్ణ, భాస్కర్, యల్లేష్ తేజ, గణేష్, భూపతి, రామరాజు, శ్రీను, అజ్జు, నవీన్, చిన్న స్వామి, శాంతారావు, దిలీప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

**ములుగు /నూగురు వెంకటాపురం/జూలై 12(విజయం న్యూస్):**

గ్రామాల్లోని ప్రజలందరూ కాలానుగున వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి భవ్య శ్రీ అన్నారు. ఎదిర పిహెచ్‌సి ఆధ్వర్యంలో మరికాల గ్రామంలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. గ్రామంలోని 28 మందికి ఓపి లని పరీక్షించి తగు మందులను అందించారు. గర్భిని స్త్రీలకు హిమోగ్లోబిన్ పరీక్ష చేసి మందులను,తగు జాగ్రత్తలు పాటించాలని చూసించారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. దోమతెరలను వాడాలని, ఇంటి ఆవరణలో మురికి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. పిహెచ్‌న్ యాక లక్ష్మి, ఎమ్ ఎల్‌హెచ్‌పి జ్యోతి, ఎఎన్ఎం ఆదిలక్ష్మి, సూర్యకుమారి, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం అన్ని రంగాల్లో రోల్ మోడలే

**సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది**
**నేటి వరకు మొత్తం 462 మందికి లైసెన్స్**
**ఎల్ఎల్ఆర్ లు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**




**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా నిలుస్తుందని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు వివిధ వినూత్న కార్యక్రమాలలో ఒకటి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లాంటివి చేపట్టి రాష్ట్రంలోనే ఖమ్మంను ఆదర్శంగా తీసుకుంటున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీవోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఆరవ రోజు కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యాలయంలో భాగంగా ప్రమాదల నివారణపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం ఖమ్మంలో చేపట్టే అనేక కార్యక్రమాల పట్ల పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఖమ్మం వైపు చూసి అలాంటి కార్యక్రమాలు తమ నియోజకవర్గాల్లో అమలు జరపడానికి ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంకు పలువురు ఎమ్మెల్యేలు ఆకర్షితులై తమ నియోజకవర్గంలో కూడా ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహిస్తామని చెప్పారని తెలిపారు. అయితే మనం ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని, ఎల్ఎల్ఆర్ కు అయ్యే ఖర్చు మీరే భరిస్తా అంటేనే అందుకు స్లాట్స్ ఇస్తామని చెప్పడం జరిగిందని, తాను స్వయంగా దాదాపు 10వేల మందికి సుమారు రూ.50 లక్షలు పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రవాణా శాఖ కు చెల్లిస్తున్నామని వారికి చెప్పామన్నారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ రూల్స్ తెలిసి ఉండాలని లైసెన్స్ పొందడంలో అశ్రద్ద వహించరాదని చెప్పారు. నిన్న ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రలను బుధవారం పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా పత్రలను పంపిణి చేశారు. ఇటీవలే కాలంలో వాహనాలు విపరీతంగా పెరిగాయని, స్పీడ్ పెరిగిందని, వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య కూడా నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. నేడు 110 మందికి ఎల్ఎల్ఆర్ అందజేశామని, నేటి వరకు మొత్తం 462 మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీవో కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవీఐ వరప్రసాద్, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్,ఆర్జేసీ కృష్ణ, బత్తుల మురళి, పాలడుగు పాపారావు, తన్నీరు శోబారాణి, షేకీన, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలు

**సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు**



**(సత్తుపల్లి-విజయంన్యూస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు, మాజీమంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ శ్రేణులు కల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలియపరచి జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..రాహూల్ గాంధీ మీద అనర్హతవేటు కి నిరసనగా కాంగ్రెస్ అధిష్టానం నేడు సంకల్పదీక్ష పిలుపునిస్తే బీజేపి బీ పార్టీ బీఆర్ఎస్ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ ఓటమిభయంతో తప్పుడు ప్రచారం చేస్తూ రైతులపై మొసలికన్నీరు కారుస్తూ వారిని రెచ్చగొట్టాలనుకోవడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతులకోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వస్తే ఉచితవిద్యుత్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో తప్పులేదని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా వారిని మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వమే నిజమైన రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పి ప్రైవేటు విద్యుత్ సంస్థల దగ్గర అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తూ కమీషన్లు దండుకుంటున్నారని రైతులకు చాలిచాలని ఉచిత విద్యుత్ ఇస్తూ భారీఅవినీతికి పాల్పడుతుందని దుయ్యబట్టారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీలు ఎత్తివేత, పెరిగిన ఎరువుల ధరలు, వడ్లు కొనుగోలులో నిర్లక్ష్యం, అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోకపోవడం లో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ్ల పుల్లారావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చోటు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొదమసింహం వంశీ, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకటేశ్వరరావు, కత్తి మాధవరెడ్డి, కర్నాటి పిచ్చిరెడ్డి, జిల్లెళ్ళ వెంకటరెడ్డి, ప్రచార కమిటీ నాయకులు బొడ్డు కృష్ణ, పోతురాజు నరేంద్ర, కల్లెపల్లి రమేష్, ఎక్కిరాల కృష్ణ, రాయల వెంకటేశ్వరరావు, కళ్లేపల్లి మల్లికార్జునరావు, మల్లాది కృష్ణ, సంగసాని సుబ్బారావు, సైదయ్య, ఆఫ్రోజ్, సమీర్, మేకల ప్రసాద్, బానోతు నందా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# 24గంటల విద్యుత్ సరఫరాపై చర్చకు సిద్ధం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్రంలో 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నానని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వానివి ప్రచార ఆర్భాటాలే తప్ప ఆచరణ మాత్రం శూన్యమని రాష్ట్రంలో ఎక్కడా ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని, 24గంటలకు కరెంట్ పై చర్చకు సిద్ధమని పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ బలపడుతుందని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ కాంగ్రెస్పై విషం చిమ్ముతున్నారని భయమెత్తారు.ఉచిత విద్యుత్ పథకం అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 24 గంటలు ఉచిత కరెంటు పేరుతో రైతులను మభ్యపెడుతూ బడా పారశ్రామికవేత్తలకు ఉచితంగా కరెంటు సరాఫర చేస్తు వారి దగ్గర నుండి కమీషన్లు దండుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తానా సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా ఉచిత కరెంటు నిలిపివేస్తామని చెప్పలేదని ఆయన అన్నారు. జరిగేదంతా ప్రజలు చూస్తున్నారని ఏసీ,డీసీ చార్జీల పేరుతో అదనపు వసూళ్లు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలు సంస్థల నుండి తెలంగాణ రాష్ట్ర డిస్కంలు విద్యుత్ సరఫరా చేస్తుంటే వాటికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా 50వేల కోట్ల రూపాయల నష్టంలో నేడు విద్యుత్ డిస్కంలు పేరుకు పోయాయని ఆరోపించారు. ఈ నష్టమంత రాష్ట్ర ప్రజలపైనే మోపుతారు కదా డిస్కొంల నుండి ఉచిత విద్యుత్ ను బడా పారిశ్రామిక సంస్థలకు సరఫరా చేస్తున్న మాట వాస్తవం కాదా అని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వ అనే రద్దుకు నిరసనగా గాంధీభవన్లో సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్న నేపథ్యంలో బిజెపికి మచ్చ రాకూడదని బీఆర్ఎస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ చెప్పిన విధంగా టిఆర్ఎస్ బిజెపికి బీటీమనే తేటతెల్లమవుతుందని విమర్శించారు. స్థానిక మంత్రి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని రోడ్డు మీదకు వచ్చి దిష్టిబొమ్మ దహనం చేస్తే తప్పు ఒప్పు అవుతుందా అని ఆరోపించారు. ఉచిత కరెంటు పేరుతో చేస్తున్న దిగాను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా బయటపెడుతుందని హెచ్చరించారు. మాకు ఏ మతతత్వ పార్టీతో సంబంధం లేదని చెప్పుకుంటున్న మంత్రి ఎంఐఎంతో, బిజెపితో తెరచాటు ఒప్పందాలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పై ఎంత విషయం చిమ్మితే అంత బలపడతామని ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తారని తెలిపారు. ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజాహుద్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ... వాస్తవాలను అవాస్తవాలుగా వక్రీకరించి మాట్లాడడమే టిఆర్ఎస్ నైజం అయిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాటల్లో ఉచిత విద్యుత్ అవసరం లేదు అనే మాటే లేదని స్పష్టం చేశారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలుమాని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని, కార్పొరేటర్లు దుద్ధుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం, రఘునాథపాలెం మండల కన్వీనర్ భూక్యా బాలాజి నాయక్, నగర మైనారిటి అధ్యక్షులు ఎస్.కె. అబ్బాస్ భాయ్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, మైనారిటీ నాయకులు ముజాహిద్దీన్, అబ్దుల్ అహద్, రియాజ్, మైనారిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రబ్బానీ,8 వ డివిజన్ కార్పొరేటర్ లాకావట్ సైదులు, రఘునాథ పాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజీ, మారం కరుణాకర్ రెడ్డి, ఏలూరి రవికుమార్, కోటపాడు సర్పంచ్ బాతుల రమణ సుధాకర్ యాదవ్, జొనబాయిన పాపాయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది





- అందుకే రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారు
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం
- ట్రాన్స్ కోకు ఇవ్వాల్సిన 60వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తల్లాడ మండలం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

బీఆర్ఎస్ కు ఓటమి భయం పట్టుకుందని... ఆ భయంతోనే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి. శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిర్వహించిన ధర్నాలో భాగంగా తల్లాడ మండలం మల్లారంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల, రైతుల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. వైయస్ సీఎం అయ్యాక తొలి సంతకం రైతుల ఉచిత విద్యుత్ ఫైల్ పైనే పెట్టారని, అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు కాగితాలకే తప్ప ఆచరణలో అమలు కావని విమర్శించారు. రైతులకు ఉచిత విద్యుత్ బకాయిల నిమిత్తం ట్రాన్స్ కో కు ఇవ్వాల్సిన 60 వేల కోట్ల రూపాయాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ నిధులు పక్కదారి మళ్లయానే ఆరోపణలు ఉన్నాయని దీనిపై విచారణ జరిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మానవతా రాయ్, కొండూరు సుధాకర్, రఘుపతి రెడ్డి, గోపి శెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### మానుకొండ శ్రీధర్ కుటుంబానికి పొంగులేటి పరామర్శ

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఖమ్మం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ చిన్నకుమారుడు మానుకొండ శ్రీధర్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుని ఫొటోకు పూలు వేసి నివాళ్లర్పించారు. చిన్న వయస్సులోనే గుండెపోటు రావడం బాధాకరమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర తదితరులున్నారు.

### కెఎల్ లక్ష్మారెడ్డికి పొంగులేటి నివాళ్లు

**పాల్వంచ :** ప్రముఖ కెఎల్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కె. లక్ష్మారెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం విద్యారంగానికి, సమాజానికి కె.ఎల్.ఆర్ చేసిన సేవలను పొంగులేటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఖమ్మం నగర స్వరూపాన్ని మర్చేశాం

**మొదటి పేజీ తరువాయి..**

38వ డివిజన్ ఖిల్లా లో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఒక్క ఫైనాన్షియల్ లోనే ఎస్డీఎఫ్ కిందా రూ.50కోట్లు, సుడా నిధులు రూ.12కోట్లు, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.20 కోట్లు ఇలా కోట్లాది రూపాయలు నిధులు తెచ్చుకున్నామన్నరు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి మరో రూ.300 కోట్ల పనులు ఉన్నాయని వాటికి తెచ్చుకుంటే ఖమ్మం నగరం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకున్న వారం అవుతామని పేర్కొన్నారు. అందుకు మళ్ళీ తెలంగాణ ప్రభుత్వాన్ని, కేసీఅర్ గారికి ఖమ్మంను గెలిపించుకుని హ్యాట్రిక్ కొట్టాలని అందుకు ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు.ప్రతి డివిజన్ లో దాదాపు 3 కిలోమీటర్ల మేర సీసీ డ్రెయిన్లు వేస్తున్నామని, కార్పోరేషన్ మొత్తం 33 కిలోమీటర్లు పూర్తిస్థాయిలో కాల్వల నిర్మాణం చేస్తామన్నారు. నగరంలో గతంలో 25 వేల నల్లా కనెక్షన్స్ ఉండగా నేడు 75 వేల నల్లాల కనెక్షన్స్ ను ఇంటింటికీ వచ్చామన్నారు. ప్రతి ఇంటికి శుద్ది చేసిన త్రాగునీరు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఎంఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డిఈ లు నవ్య జ్యోతి, స్వరూప రాణి, ఏఎంసీ ఛైర్మన్ దోరెపల్లి శ్వేత, కార్పొరేటర్లు రాపర్తి శరత్, తోట గోవిందమ్మ రామారావు, పాకాలపాటి విజయ శేషగిరిరావు, ఆలియా షౌకత్అలీ, దాదే అమృతమ్మ సతీష్, పసుమర్తి రామ్మోహన్, ఆర్జేసీ కృష్ణ, శీలంశెట్టి వీర భద్రం, పొన్నం వెంకటేశ్వర్లు, పగడాల నాగరాజు, తాజుద్దీన్, తౌసిఫ్, మెహబూబ్ అలీ, సలీం, అసిఫ్, అఫ్సర్, అరేంపుల వీరభద్రం, దోరేపల్లి రవి, కన్నం ప్రసన్న కృష్ణ, మజీద్, ముజాహిద్, తన్నీరు శోబా రాణి, షకీన, ఫిరోజ్, మౌసిన్ తదితరులు ఉన్నారు.

## ఉచితకరెంట్ ఇచ్చిందే వైఎస్ఆర్

- ఉచిత కరెంట్‌కు కోత పెట్టింది సీఎం కేసీఆర్
- రైతులు విష్మరిస్తారనే భయంతోనే ఆ నేపం కాంగ్రెస్ పై నెట్టేస్తున్నారు
- రేవంత్ మాట్లాడింది ఒక్కటి.. ఆరోపణలు చేసేది ఒక్కటి
- రాజకీయంగా ఎదురుకోలేక పిచ్చి ప్రయత్నాలు
- ఖమ్మం జిల్లాలో 10కి పది సీట్లు గెలుస్తాం
- విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి

**(కొత్తగూడెం-విజయం న్యూస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులకు, ప్రజలకు ఉచిత కరెంట్ ఇచ్చిందే నాటి ముఖ్యమంత్రి , ప్రజల గుండెల్లో నిలిచిన మహానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఉచిత కరెంట్‌కు తూట్లు పోడిచి, రైతులను 24గంటల కరెంట్ అంటూ మాయమాటలతో గారడి చేస్తూ భూతభవిష్యత్‌ను నోటితో చూపిస్తున్నది సీఎం కేసీఆర్ అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమ్మర్శించారు. బుధవారం కొత్తగూడెం నగరంలో పర్యటించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, పీసీసీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావును తన కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పొంగులేటినీ పోట్ల శాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగ పలు అసక్తికరమైన రాజకీయ సమీకరణాలపై చర్చించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత 24గంటల కరెంట్ ఇస్తున్నానని దేశం మొత్తం చాటిచెబుతున్న సీఎం కేసీఆర్ కు, రాష్ట్ర ప్రజలకు ఒక విషయంలో స్పష్టత ఉండాలని, గమనించాలని కోరారు.



2006లోనే డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటూ ఉచిత విద్యుత్ ను రైతులకు అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుంది. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక పీసీసీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ది. ఉచిత విద్యుత్ ని అడ్డంపెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని రేవంత్ రెడ్డి చెబితే దాన్ని తప్పు దారి పట్టిస్తున్నారు. రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రతి మాటను వక్రీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలకు గురి చేస్తున్నారు. రైతు రుణమాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ చెప్పి ఏళ్లు గడిచినా నేటికీ అమలు చేయలేదు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శౌరి, నాగసీతారాములు, ధర్మారావు, కాంగ్రెస్స్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.